సీతారామ యుద్ధం

రామలక్ష్మి



రామచంద్రం సంగీతం వచ్చినవాడు. కేవలం వచ్చినవాడు మాత్రమేకాదు—ప్రజ్ఞావంతుడు కూడాను. అంతెందుకు. అతను కొంచెం కృషిచేశాడో "గ్రామరులోకి ప్రొపర్‌నౌను" పనికివచ్చినంత వాడవుతాడు. అయితే అతనికి ఒకరి జోలి, ఒకరి పొగడ్తలు అనవసరం.

'రేడియోలో పాడవయ్యా!' అంటే "ఊహూ"— 'సంగీత కచ్చేరీ ఇస్తావటయ్యా?' అంటే "ఊహూ". ఇలా కొందరు మిత్రులు అతని వైదుష్యమంతా అడవి గాచిన వెన్నెలఅయిపోతున్నదే అని తెగ వగచి, ఆ వెన్నెలను దేశాలమీదకు లాగాలని ప్రయత్నించారు. చివరకు వారి ప్రయత్నం కూడా అడవిగాచిన వెన్నెల, కాకపోతే బూడిదలో పోసిన పన్నీరు అయింది.

చీమ కుట్టినట్లు దులపరించుకున్న రామచంద్ర సంగీత సుధాకర సార్వభౌముడికి మరొక చిక్కు వచ్చిపడింది. ఈమధ్యనే అతనికి పెళ్లయింది. భార్యపేరు హేమలత. ఆ పెంకిపిల్ల తన పేరుకు, రామచంద్రం పేరుకు అమరిక ఏర్పడాలని 'సీత' అని మార్చుకుంది. ఏమైతేనేం ఆమె చెప్పిన మాటలు శ్రద్ధగా వింటాడు రామచంద్రం. భార్యమీద ప్రేమ ఎక్కువ కావటంతో క్రొత్త క్రొత్త రాగాలకు అతని గొంతు సర్దుకుంటున్నది.

సీతకు సినిమా—పాటలంటే ప్రాణాలు విడిచి పెట్టే స్వభావం ఉన్నది. రామచంద్రం సహిష్ణుకత అంతా రభసఅయిపోవటం ఇక్కడే. అలా అని సీత ఒక సినిమాకు వెళ్ళటానికీ, ఒక రేడియో వినటానికీ అడ్డు చెప్తాడాఅంటే ఎంతమాత్రమూకాదు. అటువంటి అసూయా ద్వేషాలు అతని కెన్నడూ



సీతారామ యుద్ధం

లేవు—కాని, ప్రశాంత నేమ యూల తను ఆరుబయట కూర్చుని త్యాగరాజస్వామి హృదయంగా తన హృదయాన్ని మలుచుకుని “జగమే లే పరమాత్మ ఎవరితో మొరలిడుదు” అనే వేళకు—“వన్నె చిన్నెల చిలకుందీ—నిన్నొకసారి రమ్మంది” అని పాడుతూ సీత వస్తేనే అతని బాధ. తన ఆర్ద్రభావాలన్నీ ఎవరో దోచుకుపోయినట్లవుతుంది. తనెన్నడూ ఎరుగని ఆగ్రహావేశాలు పిచ్చిగా ముందుకు వస్తాయి. అయినా ఏం చెయ్యగలడు రామచంద్రం. సీత ఎంత ప్రేమిస్తుందో అంత పెంకితనమూ చేస్తుంది. రామచంద్రం ఓర్పుగా చెప్పినకొలదీ ఆవిడ హాస్యానికి అవధుల్లేకుండా పోయింది. ఇది పని గాదని ఆమెకు సంగీతం నేర్పటానికి పూనుకున్నాడు. కొత్తొక వింత కాబట్టి కొన్నాళ్లు శ్రద్ధగా నేర్చుకుంది సీత. నాలుగైదు కృతుల వరకూ వచ్చినాక క్రమంగా అతను ఒకటి చెప్తుంటే తను మరొకటి అనటం మొదలుపెట్టింది. ‘రాగ సుధారస పానము జేసి’ అని అతను చెప్పబోతాడు—‘రాగమం దనురాగ మొలికి రక్తి నొసగును గానం’ అంటుంది సీత కొంటెగా. రామచంద్రం ఉసూరుమన్నాడు.

అలాంటి రోజుల్లో ఒకరోజు రామచంద్రానికి జీవితంమీద విపరీతమైన విరక్తి కలిగింది.

ప్రతిరోజూ కాలేజీనుండి రాగానే హాయిగా స్నానంచేసి, చల్లని మలయమారుతాన్ని అనుభవిస్తూ మంద్రమై, మధురమై భాసించే నాలుగైదు రాగాలను ఆలపిస్తాడు అతను. ఆరోజు......ఎందుకో అతని మనసు తరంగోన్మత్తమైన జలధిలా వుంది. తన సంగీత సహాధ్యాయుడైన వెంకటేశ్వర్రావు గత రాత్రి అమృతవాహినిగా గానం ఒలికిస్తుంటే ముందున్న త్యాగరాజస్వామి పటంనుండి పూలమాల జారి అతని ప్రోల వాలిందట. ఆ అనందోద్వేగంలో అతని మనస్థితి ఎలా ఉండిఉంటుంది? రామచంద్రం ఆలోచిస్తున్నాడు. అనియంత్రితమై, అప్రయత్నంగా రామచంద్రం పెదవులు కదిలాయి.

‘రామా యిక నన్ను బ్రోవరాదా.....దయలేదా:..’ రామచంద్రానికి ప్రపంచం తెలియటంలేదు. పూర్తిగా వివశుడయ్యాడు. కానీ తొందరలోనే అతన్నెవరో తట్టి లేపినట్లయింది. మరేమీకాదు—లోపల సీత కొంచెం హెచ్చుస్థాయిలో ఏదో పాడుతున్నది. రామచంద్రంకి ఒళ్లు మండిపోయింది. కాళ్లల్లో పడుతున్న పంచెను ఎడంచేత్తో పట్టుకుని కోపోద్రిక్తుడై ఆ గదిలోకి నడిచాడు. ఆ స్థితిలో రామచంద్రాన్ని ఎవరూ గుర్తుపట్టలేరు. ఎప్పుడూ ప్రశాంతంగా, నిర్విశేషంగానే నవ్వుతుండే అతని కళ్లు అశాంతిని, కోపాన్ని ప్రస్ఫుటం చేస్తున్నాయి. సీత మామూలుగా పాడుతున్నది:

“ఒహో......ఒహో.....నినే కోరెగా—కుహూ.. కుహూ అనీ కోయిలా”

“సీతా! నిన్నే పిలుస్తున్నది. నేను పాడుకునేటప్పుడు గోల చెయ్యవద్దని ఎన్నిసార్లు చెప్పాను.” రామచంద్రం గొంతులో బాధో, కోపమో తారట్లాడింది.

ఈ హఠాత్సంభూత ప్రభంజనానికి ఉలిక్కిపడి, మరుక్షణం పకపక నవ్వింది సీత.

“నిన్ననే కదండీ ఈ సినిమా చూశాను. మీరు ప్రక్కన లేకపోతే చూసినట్లేలేదు. రేపు ఇద్దరం వెళ్దాం. అందులో ఈ పాట......అదే......”

“నోర్ముయ్—నువ్వు పాడ నక్కరలేదు, ఇక్కడ ఉండనవసరం కూడా లేదు......”

“అదికాదండీ......కొంచెం విందురూ. ‘కుషీ కుషీగా నవ్వుతూ—చలాకి మాటలు రువ్వుతూ’....”

“సీతా! చెప్తున్నాను—ఇకనైనా నువ్వు నా ఎదుట ఉన్నప్పుడు ఇల్లాంటి పాటలు పాడటం మానుకో......లేదా తక్షణం మీ ఇంటికి వెళ్ళిపో”

“నేను వెళ్ళిపోయాక వంట వండుతూ, త్యాగరాజకృతులు పాడుకుంటూరా?......”

“ఎల్లాగో చస్తాను—ముందు ఏదో ఒకటి తేల్చి చెప్పు.”

“నన్ను విడచి నీవు పోలేవులే......లేవులే......”

“సీతా......” రామచంద్రం కంఠంతో ఇల్లంతా ప్రతిధ్వనించింది. అతను సంగీత విద్వాంసుడు కావడం వల్ల పొరుగిళ్లవారు పరుగెత్తుకు రాలేదు. కోపం ఉవ్వెత్తుయి, రామచంద్రం సీత—జుత్తు గట్టిగా పట్టుకున్నాడు. క్షణమో, అరక్షణమో విలంబనం జరిగిపోయిందిగాని, లేకపోతే సీత కపోలాలు రక్తవర్ణం దాల్చిఉండేవి.

“బాబూ! యిలాంటి మడ్డి కాఫీ యిస్తున్నారే...దీన్నుంచి మేం తప్పించుకునే వుపాయం చెబుతారా?” అనడిగాడు బ్రహ్మచారి హోటల్ యజమానిని.

“మీకు గనుక ప్రత్యేకంగా చెబుతున్నాను. ఈ రహస్యం. వెంటనే పెళ్లిచేసుకోండి. మేం కాఫీపౌడర్ అమ్ముతున్నాం. అది కొనుక్కోండి...అంతే” నన్నాడా ఆపద్బాంధవుడు.

పరితాపమూర్తి

ఎందుకో రామచంద్రం—కళ్లు ఎంత క్రోధారుణచ్ఛాయలు అలుముకున్నా సీత భయపడదు. అతను ఒకవేపు జుత్తు పట్టుకు కొట్టటానికి సిద్ధంగా ఉంటే, ‘అబ్బ ఎంత కోపం వచ్చింది ఇవాళ మీకు’ అన్నది నవ్వి, అతనివైపు చూస్తూ. చప్పున ఆమెను విడచి, తొందరగా గదిలోకి వెళ్ళిపోయాడు.

రామచంద్రం మనసునంతటినీ ఒక విధమైన నిర్విణ్ణత ఆవరించుకుంది. నిర్నిమేషాలైన కళ్లతో అతడు కిటికీ దగ్గర నిలబడి బయటకు చూస్తున్నాడు.

సీత వచ్చి అతని ప్రక్కన నిలబడింది.

“ఏమిటి చూస్తున్నారు? ఆ దూరపు కొండలనా, ఈ నీల ఆకాశాన్నా?”

“ఏమిటని చూడగలం సీతా! ఈ సృష్టిలో చూడగలిగినదల్లా ఈ చెట్లూ, కొండలూ, గుట్టలూ, ఆకాశమూ, మనుషులూ —ఇంతేనా?......కాదుగా ఇంకా ఏదో ఉన్నది సీతా—ఈసృష్టిలో నిక్షిప్తంగా ఉన్న సౌందర్య విలసితమై, సమగ్రస్వరూపం కలిగిన ఆ విశ్వశక్తిని చూడాలని ఉన్నది. ఇటువంటి సంకీర్ణ సౌందర్య ప్రకాశినియైన ప్రకృతి మధ్యనే నిలచి రాధ కృష్ణుడికోసం పరితపించేదట—ఎలా అనుకున్నావు సీతా?—

“నీవులేని జగమ్మె నిజముగా శూన్యమ్మె
వెలుగు వెన్నెల లన్ని అచ్చోట మాయమ్మె
ప్రకృతి కాంతయె యెంతొ పరితపించును సుమ్మ
ఈ రాధికా హృదయ వేదనమ్మనుబోలి.”

“అబ్బ! మీకు కవిత్వం కూడా వచ్చేస్తున్నట్లుంది నా ప్రాణానికి......ఎందుకండీ ఈ పిచ్చి ఆలోచనలు—హాయిగా ఉండకుండా, చక్కగా ‘మన ఆనందమయమైన సంసారము—ప్రేమసుఖసారము నాకు సింగారము’ అనుకుంటూ......” సీత రామచంద్రంవైపు చూసి, నాలిక కొరుక్కుని వంటింట్లోకి పరుగుతీసింది.

అప్పుడే రామచంద్రానికి జీవితంమీద పూర్తిగా విరక్తి కలిగింది. మరి ఏభై సంవత్సరాల క్రితం తను పుట్టవలసింది. అప్పుడు ఇంత అన్యాయంగా ఉండకపోను స్థితి.

“కటకటా నా చరితము కర్మ కఠోరమయ్యా!” అంటూ ‘చక్రవాకం’లో విలపించింది రామచంద్రం మనసు.

* * *

ఒకరోజు......

సీత పెదవులపై ఏదో సినిమా—గీతం కొత్త రాగాలు పుంజుకుంటోంది. గిన్నెలు, చెంబులు అనబడే వాద్యాలు శక్తివంచన లేకుండా సీత పాటకు సహాయపడుతున్నాయి.

ఇంతలో అలలు అలలుగా ఒక పాట వినిపించింది. లోపలి గదిలోనుండి—‘నడచిపోయింది ఎంతో నాజూకుగా.....నిన్న కనిపించింది—నన్ను మురిపించిందీ.’

సీత ఆశ్చర్యపోయింది. ఆ గొంతు ఎంతదూరం నుండి వినిపించినా, ఎంత మెల్లగా వినిపించినా తను పోల్చుకొనగలదు. ఇంతకూ ఆ పాడుతున్నవాడు రామచంద్రమే. గత ఏడాదిగా తను కాపురానికి వచ్చినది మొదలు ఇప్పటివరకూ అతను సినిమా పాట పాడటం ఎప్పుడూ వినలేదు. అందుకే ఆశ్చర్యపోయింది.

పైగా ఎంత చక్కగా పాడుతున్నాడు. సంగీతం తప్ప, సినిమా పాటలు చక్కగా పాడగలడా అనుకునేది. మరి ఇప్పుడు......

గబగబ లోనికివెళ్ళి చిరునవ్వు నవ్వుతూ రామచంద్రం ప్రక్కన కూర్చుంది సీత. పాట పూర్తయ్యే వరకు రామచంద్రం సీతవైపు చూడలేదు.

సీత నవ్వుతూ అన్నది: “ఈ పాటంతా మీకెలా వచ్చిందండీ? సినిమా పాటలు కూడా పాడగలరన్న మాట.”

“నేను పాడేదేమిటి, ఆ అమ్మాయి పాడాలి

ఎంత మధురంగా పాడింది......హృదయంలో గుచ్చు కుంది......"

"ఏ అమ్మాయండీ?"

"నీకు తెలియదులే! నిన్న సాయంత్రం నీ బాధ పడలేక అలా పార్కుకు వెళ్లానా! నారాయణతీర్థుల వారి తరంగం ఒకటి పాడుకుంటూ బెంచీమీద కూర్చున్నాను........

ఇంతలో ఒక పాలరాతిబొమ్మలాంటి అమ్మాయి వచ్చి, మహా శ్రద్ధతో నా పాట వింటూ అక్కడే నిలుచుంది. ఎంతసేపటికీ కూర్చోదు......మధ్యలో పాట ఆపి, కూర్చోమని చెప్పి, ఆమె నా ప్రక్కనే కూర్చున్నాక, తిరిగి పాట మొదలుపెట్టాను. తర్వాత ఎంతోసేపు ఆ పిల్ల నన్ను పొగిడింది. సీతా! చెప్పొద్దు! ఆ అమ్మాయిది తియ్యనికంఠం. అది గమనించి, నేను జంకుతూ 'మీకేమైనా పాటలువస్తే పాడండి' అన్నాను. కసిరికొడుతుందనుకున్నాను సుమీ! కానీ, ఎంతో బతిమాలించుకోకుండానే తియ్యగా, చక్కగా తేనెలూరే కంఠంతో ఈ పాట పాడింది.

ఆ పాటంతా నా మనసుకు పట్టిపోయిందనుకో సీతా......సినిమా పాటల్లో ఇంత అందం ఉన్నదని ఈనాటివరకు తెలియదు నాకు......మళ్లీ రేపు కలుస్తానంది. జయదేవుని అష్టపది నేర్పించాలట.... రామచంద్రం చెప్పుకుపోతున్నాడు. సీత ముఖకవళికలు చాలామటుకు మారిపోయినయ్.

ఇలా రామచంద్రం ధోరణి రెండు రో[illegible] నుండి ఒక్కలాగే ఉంది.

ఎక్కడిగొడవ అనుకుంటున్నది సీత.

ఆ సాయంత్రం వెన్నెల్లో కూర్చుని కూనిరాగం తీస్తున్నాడు రామచంద్రం. సాధారణంగా అటు వంటివేళల్లో అష్టపదులు పాడుతాడు అతను. కాని ఇప్పుడు సినిమా-గీతం ఒకటి అతి మెల్లగా మహా విరహంతో ఆలపిస్తున్నాడు.

"గోపాలుడు నిను వలచి—నీ పాటను మది తలచి ఏ మూలనో పొంచి పొంచి వినుచున్నాడని ఎంచి—పాడవేల రాధికా'

సీత వచ్చింది. చంద్రబింబంలాంటి ఆవిడ మొహం ఎందుకో చిన్నబోయి ఉంది.

"ఏమిటలా ఉన్నావు. ఇవాళ ఆ అమ్మాయి ఎంతో చక్కగా తయారై వచ్చింది. అచ్చం రాధలా ఉన్నది. అన్నట్టు పేరు కూడా రాధే! ప్చ్. నా పేరు కృష్ణుడై ఉంటే ఎంత బాగుండును—రామచంద్రుడట రామ చంద్రుడు. అయినా ఫరవాలేదులే మార్చుకోలేనా ఏమిటి?"

"చాల్లెండి. మీరు సినిమా పాటలు పాడుతోంటే వాకేం బావులేదుసుమండీ.....ఆ...కృతి నేను మరచి పోయాను. నేర్పిస్తారా?

"ఏమిటది?"

"ఒక మాట, ఒక బాణము, ఒక పత్నీవ్రతుడే"

"ఎవరు వ్రాశారు? ఓహో త్యాగరాజుగారే కాబోలు, అయినా అంత నీతివంతమైన పాట నేను పాడలేను. ఎంత సేపటికీ ఆ అమ్మాయి పాడిన పాటే చెవుల్లో తిరుగుతున్నది. రేపు మళ్లీ పాడించు కోవాలి రాధచేత. అన్నట్లు నువ్వు కూడా పాడతావు కదు సీతా! ఏదీ ఒక్కసారి......"

ప్రతివారం ఆంధ్ర దేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.

"అహహ! అతిథులకోసం కొన్న
ప్యారీ మిఠాయిలు
చాలామటుకు తినేశాను!"

ప్యారీ మిఠాయిలు అనివార్యమైనవి. ప్రతివారు అభిలషిస్తారు. రుచికరమైనవి. పుష్టికరమైనవి.

రుచికరమైన ఈ రకరకాలను కొనండి:
లెమన్ బార్లీ కోకోనట్సు
జింజర్ కాప్స • లాక్టో బాన్ బాన్స
డెవాన్ క్రీమీ టాఫీ

ప్యారీ అవునో కాదో గమనించండి రాపర్ మీద పేరు ఉంటుంది

Parry's

తయారీ: ప్యారీస్ కన్ఫెక్షనరీ లిమిటెడ్, మద్రాసు.

IWT/PRS/1984

ఉత్సాహానికి
హుషారుకు
కారణం!
రాగోలైన్

ఈ పుష్టికరమైన ఆహార పానీయమును
మీరుకూడా పుచ్చుకొని యెల్లప్పుడు
ఉత్సాహంగా వుండండి !!

ఫైన్ కెమికల్ వర్క్స్,
పి. బి. 71, మైసూరు-4

కుటుంబము అంతకీ...

కాల్గేట్ ఆల్ - పర్పస్ టాల్క్‌లో వింతైన పుష్పముల
చాలసేపు ఉండే పరిమళము లభిస్తుంది

పొదుపు మరియు
పేరుగాంచిన కాల్గేట్
నాణ్యత....

స్నానానంతరము,
దుస్తులు ధరించే ముందు
మరియు వీధిలోకి
వెళ్లినపుడు, కాల్గేట్
టాల్క్‌ను మీ ఒళ్లంతా
జల్లుకోండి....

మృదువైన మరియు
సౌమ్యమైన
యీ పౌడరు
పాపాయి లేత
చర్మమునకు దివ్యమైనది.



కాల్గేట్
ఆల్-పర్పస్ టాల్క్

సీతారామ యుద్ధం

"అక్కర్లేదు" చివాలున లేచి వెళ్ళిపోయింది సీత. రామచంద్రం ఆనందం అనిర్వచనీయం.

* * *

తెల్లవారింది. మళ్లీ సాయంత్రమయింది. వెన్నెల వచ్చింది. రామచంద్రం ఏదో సినిమా విరహగీతం పాడుతున్నాడు. అయితే అతను సీత మనోభావాన్ని గుర్తించలేని స్థితిలోలేడు.

సెలవు గనక ఇంట్లోనే ఉన్నాడు. ఆవిడ తనకు వినిపించేటట్లు కొన్ని కృతులు పాడింది. తొమ్మిది గంటలవేళ "మనసు నిల్ప శక్తిలేకపోతే"—ఒంటి గంటకు 'అన్యాయము సేయకురా'—నాలుగు గంట లప్పుడు. 'మనసు కరుగదేమి శ్రీమానిని మనోహర' ఆవిడ కంఠంలో మధురిమను గుర్తించి రామచంద్రం ఆశ్చర్యపోయాడు.

అయినా ఇప్పటివరకూ అతని ధోరణి ఇలా సాగి పోతున్నట్లే క్షణక్షణానికి సీత నిగ్రహించుకోలేక అవస్థపడుతున్నది.

రామచంద్రం స్వచ్ఛమైన కంఠంతో పాడు తున్నాడు.

"సన్నగ వీచే చల్లగాలికీ కనులు తెరిచినా నీవాయె, నే కనులు మూసినా నీవాయె......"సీత తట్టుకోలేక పోయింది.

"ఇల్లాంటి పాటలు పాడితే నే నిక్కడ ఉండను" అంది.

"కనులు తెరిచినా నీ........"

"పాట ఆపుతారా? పొమ్మంటారా? మీ రా పాట పాడుతుంటే పరమ ఛండాలంగా ఉంది"

"ఏముంది?"

"నాకు బాగులేదు."

"ఇన్నాళ్లూ సినిమా పాటలంటే గింజాకునేదానివి. నాకు ఇష్టమనగానే నీమోజు తీరిందేమిటి?......"

"ఏమో మీరు పాడితే నాకు నచ్చదు."

"నన్ను పెళ్ళిచేసుకునేముందు సినిమా పాటలు ఎంతమాత్రం పాడకూడదు అని ఆంక్ష విధించ వలసింది. ఇప్పుడు నేను ఒప్పుకునేదిలేదు. ఇష్టం లేకపోతే వెళ్ళిపో."

సీత కదల్లేదు. అనుమానంగా చూశాడు రామ చంద్రం. ఆమె కన్నీరు కాలువలు కడుతున్నది. దగ్గరకు జరిగి అనునయంగా అడిగాడు.

"సీతా నిజం చెప్పు......నేను పాడటం నచ్చలేదా? ఆ అమ్మాయి పాడటం నచ్చలేదా?" సీత పెదవి కొరుకుతూ తలవంచింది. రామచంద్రం నవ్వాడు.

ఇంతకూ అతని నాటకం పర్యవసానంగా సీతలో ఎటువంటి మార్పు వచ్చిందో సరిగ్గా తెలియదుగాని, ఆ తర్వాత రెండు రోజులవరకు తన సంగీతానికీ, సమభి హారానికీ స్వస్తిచెప్పి, ఆమెను ఓదార్పటంలో మునిగి పోయాడు రామచంద్రం.